# Goda Kalyanam Procedure:



శ్రీరంగ నాయక్యై నమః

## శ్రీగోదా కల్యాణము

(ఆరాధన పూర్తి అయిన తరువాత కల్యాణసామగ్రిని సమకూర్చుకొని, గోదా రంగనాథులను వేదికపై వేంచేపు చేసి ఆచమనము చేయవలెను.)

ఆచమ్య :

ఓం అచ్యుతాయ నమః

ఓం అనంతాయ నమః

ఓం గోవిందాయ నమః

(చేతులు శుద్ధిచేసుకొని)

ఓం కేశవాయ నమః - ఓం నారాయణాయ నమః

ఓం మాధవాయ నమః - ఓం గోవిందాయ నమః

ఓం విష్ణవే నమః - ఓం మధుసూదనాయ నమః

ఓం త్రివిక్రమాయ నమః - ఓం వామనాయ నమః

ఓం శ్రీధరాయ నమః - ఓం హృషీకేశాయ నమః

ఓం పద్మనాభాయ నమః - ఓం దామోదరాయ నమః



సంకల్పము :

శ్రీ గోవింద! గోవింద! గోవింద! ఏవంగుణ విశేషణ విశిష్టాయాం అస్యాం శుభతిథౌ భగవద్భాగవత ఆచార్య కైంకర్య రూపేణ శ్రీ గోదా రంగనాథయోః పాణి గ్రహణ కర్మ కరిష్యే.

(నీటిని స్పృశించి)

శ్రీగోదా రంగనాథయోః పాణిగ్రహణకర్మణి కంకణ ధారణం కరిష్యే.

(రెండు దారములతో గాని, 5 దారములతోగాని రెండు కంకణములనుచేసి వాటికి మామిడి ఆకును చుట్టి పసుపుతో తడిపి వాటికి షోడశోపచార పూజను చేయాలి)

ఓం కంకణ దేవతాయై శ్రియై నమః

ధ్యాయామి. ఆవాహయామి. ఆసనం సమర్పయామి.

అర్ఘ్యం సమర్పయామి. పాద్యం సమర్పయామి.

ఆచమనీయం సమర్పయామి. స్నానం సమర్పయామి.

స్నానానంతరం శుద్ధాచమనీయం సమర్పయామి.

వస్త్రయుగ్మం సమర్పయామి.

ఊర్ధ్వపుండ్రాన్ సమర్పయామి.

దివ్యశ్రీ చందనం సమర్పయామి.

పుష్పైః పూజయామి. ధూపమాఘ్రాపయామి.



దీపం సందర్శయామి. నైవేద్యం సమర్పయామి.

తాంబూలం సమర్పయామి.

మంగళనీరాజనం సమర్పయామి.

(రంగనాథునికి (కృష్ణునికి) కుడిచేతికి, గోదాదేవి యొక్క ఎడమచేతికి ఈ కంకణములను ధరింప చేయాలి)

శ్రీరంగనాథ స్వామినః పాదౌ ప్రక్షాళయామి.

ఆచమనీయం సమర్పయామి.

(పాదప్రక్షాళన స్వామికి చేసి, ఆచమనీయం సమర్పించాలి.)

శ్రీరంగనాథ స్వామినః ఉద్వాహకర్మణి యజ్ఞోపవీత ధారణం కరిష్యే.

ఓం యజ్ఞోపవీత దేవతాభ్యోనమః ధ్యానావాహనాది షోడశోపచార పూజాం కరిష్యే.

(యజ్ఞోపవీతములకు షోడశోపచారపూజను చేయాలి.)

(యజ్ఞోపవీతమునకు చందనాదులర్పించి స్వామికి ఎడమ భుజంపైనుండి కుడిభుజం క్రిందకు వచ్చునట్లు ధరింపచేయాలి.)

(శ్రీరంగనాథుడు తనకు కన్యకను అన్వేషించుమని బ్రాహ్మణోత్తములను పంపుచున్నట్లు భావించి నలుగురికి గాని, 8 మందికిగాని అచటనున్న పెద్దలకు తాంబూలములనిచ్చి శ్రీగోదా రంగనాథుల ప్రవరలను అనుసంధించాలి.)



శ్రీరంగనాథ ప్రవర :

పర, వ్యూహ, విభవ, అంతర్యామి, అర్చావతార

పంచార్షేయ, ప్రవరాన్విత పరబ్రహ్మ గోత్రోద్భవాయ

ఆదినారాయణ శర్మణో నప్త్రే

పర, వ్యూహ, విభవ, అంతర్యామి, అర్చావతార

పంచార్షేయ, ప్రవరాన్విత పరబ్రహ్మ గోత్రోద్భవాయ

వైకుంఠనాథ శర్మణః పౌత్రాయ

పర, వ్యూహ, విభవ, అంతర్యామి, అర్చావతార

పంచార్షేయ, ప్రవరాన్విత పరబ్రహ్మ గోత్రోద్భవాయ

వ్యూహవాసుదేవ శర్మణః పుత్రాయ

పర, వ్యూహ, విభవ, అంతర్యామి, అర్చావతార

పంచార్షేయ, ప్రవరాన్విత పరబ్రహ్మ గోత్రోద్భవాయ

శ్రీరంగనాథ శర్మణే వరాయ

శ్రీగోదా ప్రవర :

సాలామృత, సౌవర్ణ, అమృతాహరణ త్రయార్షేయ

ప్రవరాన్విత సాలామృత గోత్రోద్భవాం

కాశ్యపశర్మణో నప్త్రీం

సాలామృత, సౌవర్ణ, అమృతాహరణ త్రయార్షేయ

ప్రవరాన్విత సాలామృత గోత్రోద్భవాం
వేదాత్మనః శర్మణః పౌత్రీం
సాలామృత, సౌవర్ణ, అమృతాహరణ త్రయార్షేయ
ప్రవరాన్విత సాలామృత గోత్రోద్భవాం
విష్ణుచిత్త శర్మణః పుత్రీం
సాలామృత, సౌవర్ణ, అమృతాహరణ త్రయార్షేయ
ప్రవరాన్విత సాలామృత గోత్రోద్భవాం
శ్రీగోదానామ్నీం కన్యాం వృణీధ్వం
వృణీమహే (అని ఉచ్చరించి)
శ్రీగోదారంగనాథయోః ఉద్వాహకర్మణి
మధుపర్కం సమర్పయామి.
(పెరుగు, తేనెలను కొబ్బరి కురిడిలో కలిపి మూడుసార్లు
పెరుమాళ్ళకు సమర్పించాలి.)

మహా సంకల్పం :

భగవతో మహాపురుషస్య శ్రీ లక్ష్మీనారాయణస్య అచింత్యాపరిమిత శక్త్యా ధ్రియమాణస్య అనేక కోటి బ్రహ్మాండానాం ఏకతమే వ్యక్తావ్యక్త మహదహంకార పృథివ్యప్తేజో వాయ్వాకాశాది ఆవరణైః ఆవృతేస్మిన్ మహతి బ్రహ్మాండ ఖండ యోర్మధ్యే

ఆధార శక్త్యాది అష్ట దిగ్గజోపరి ప్రతిష్ఠితే !



అతల వితల సుతల తలాతలాది సప్తలోకానాం అధోభాగే !
ఐరావత పుండరీక వామనాది అష్టదిగ్గస్తి తుణ్డా దండోత్తంభితే !
ఇంద్రాగ్ని యమాది అష్టదిక్పాలక పరిపాలితే !
అంగ వంగ కళింగ కాశ్మీర కాంభోజాది అనేక విశేష దేశభాషా భూమిపాలవిచిత్రే !
భాగీరథీ గౌతమీ నర్మదా యమునాది అనేక పుణ్యనదీ పవిత్రితే !
అయోధ్యా మధురామాయా కాశీ కాంచ్యాది సప్తపుణ్య పురీ విరాజితే !
పంచాశత్కోటి విస్తీర్ణ భూమండలే

కలియుగే ప్రథమపాదే ! జంబూద్వీపే భరతవర్షే భరతఖండే మేరోర్దక్షిణ దిగ్భాగే, గంగాకావేర్యోః మధ్యదేశే అస్మిన్వర్తమాన వ్యావహారిక చాంద్రమానేన ప్రభవాది షష్టి సంవత్సరాణాం మధ్యే ... సంవత్సరే ... అయనే ... ఋతౌ ... మాసే ... పక్షే .... తిథౌ ... వాసరే .... శుభనక్షత్రే, శుభయోగే, శుభకరణే, ఏవంగుణ విశేషణ విశిష్టాయాం అస్యాం శుభతిథౌ సుముహూర్తే, శుభలగ్నే, సాలంకృత సహిరణ్యోదక కన్యాదాన మహం కరిష్యే.

గోదా నామ్నీ మిమాం కన్యాం సర్వాభరణ శోభితాం ।
దాస్యామి విష్ణవే తుభ్యం సర్వలోక హితాయ వై ॥
భగవతో వరదాభయ హస్తే ప్రదాయ.



## మంగళాష్టకములు

శ్రీరంగే గరుడాచలే ఖగగిరౌ సింహాచలే మందిరే ।
వైకుంఠే కనకాచలేచ నిషదే నారాయణాఖ్యా చలే॥
లోకాలోక మహాచలేచ నిషదే పుణ్యాచలేష్వాశ్రియః
పాయాత్ వో భగవాన్ పురాణ పురుషః కుర్యాత్
సదా మంగళం ॥

శ్రీరామానుజ భట్టరార్య శఠకోపానంత సంకర్షణైః
శ్రీసౌదర్శన పాంచజన్య భరతాచార్య మహావైష్ణవైః
వేదైః శాస్త్ర పురాణ వైష్ణవ కథాలాపైః సదా సేవితః
పాయాత్ వో భగవాన్ పురాణ పురుషః కుర్యాత్
సదా మంగళం ॥

పూర్వోక్త ఏవంగుణ విశేషణ విశిష్టాయాం శుభతిథౌ
శ్రీగోదారంగనాథయోః పాణిగ్రహణ కర్మణి మాంగల్య ధారణం కరిష్యే.

(మంగళ సూత్రములను తీసుకొని అక్షతల పళ్ళెమునందు ఉంచి అర్ఘ్యపాద్యాదులు సమర్పించి పసుపు కుంకుమలతో లక్ష్మీ అష్టోత్తర శతనామావళి నుచ్చరించుచూ పూజ చేయాలి)

ఓం మాంగల్య దేవతాభ్యోనమః, అర్ఘ్యాది షోడశోపచార పూజాం సమర్పయామి.



(పూజ అయిన పిమ్మట మంగళసూత్రములను తీసుకొని)

మాంగల్య తంతు నానేన లోకరక్షణ హేతునా ।
కంఠే బధ్నామి సుభగే త్వం జీవ ! శరదాం శతం ॥

మంగళ సూత్రములను పెరుమాళ్ళ హస్తమునకు స్పృశింపచేసి శ్రీగోదాదేవికి ధరింపచేయాలి.

విలాసము కొరకై తలంబ్రాలను ఇరువురు ఒకొక్కరి తరపున తీసుకొని పెరుమాళ్ళకు గోదాదేవికి ధరింపచేయాలి.

పెరుమాళ్ళయొక్క ఉత్తరీయపు అంచునందు, గోదాదేవి యొక్క కొంగు చివరియందు తాంబూలములుంచి ముడివేయవలెను.

ఆరగింపు :

పెరుమాళ్ళకు అర్ఘ్యపాద్యాదులు సమర్పించి, ఫలములు, ప్రసాదములను ఆరగింపు చేయవలెను.

# మంగళాశాసనమ్

మంగళ నీరాజనం సమర్పయామి.

లక్ష్మీచరణ లాక్షాంక సాక్షాత్ శ్రీవత్స వక్షసే ।
క్షేమంకరాయ సర్వేషాం శ్రీ రంగేశాయ మంగళం ॥

స్వోచ్ఛిష్ట మాలికాబంధ గంధ బంధుర జిష్ణవే ।
విష్ణుచిత్త తనూజాయై గోదాయై నిత్యమంగళం ॥

మాదృశా కించన త్రాణ బద్ధ కంకణ పాణయే ।
విష్ణుచిత్త తనూజాయై గోదాయై నిత్యమంగళం ॥

శ్రీమత్యై విష్ణుచిత్తార్య మనోనందన హేతవే ।
నందనందన సుందర్యై గోదాయై నిత్య మంగళం ॥

మంగళాశాసన పరైః మదాచార్య పురోగమైః
సర్వైశ్చపూర్వైరాచార్యైః సత్కృతాయాస్తు మంగళం ॥
(తీర్థ, ప్రసాద వినియోగములను చేయవలెను.)

శ్రీరంగనాయక్యై నమః

సర్వం శ్రీకృష్ణార్పణమస్తు

**Enjoy Dhanurmasam !**

**Once again Happy Dhanurmasam**

**Jai Srimannarayana !**